# 46. (117)

## "చిన్న మందా భయపడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుటక మీ తండ్రికి ఇష్టమై యున్నది" లూకా 12:32

పల్లవి: సంతోషమే సంతోషమే - సంతోషముతో స్తుతించెదన్ క్రీస్తు యేసు రక్షించినన్ - చేర్చెను తన మందలో

1. ఘోర దుర్మార్గుడనై - దారి తప్పియుండగా భూరి దయతో కాపరి యేసు - దారికి నడిపెను ॥సంతో॥
2. అక్షయమైనదియు - నిర్మలమైనదియు రక్షకుడేసు వాడబారని స్వాస్థ్యము నాకిచ్చును ॥సంతో॥
3. భయమేమి లేదికను - ప్రభు చిన్న మందకు దయ కృపతో రాజ్యమివ్వ - తండ్రికిష్టమాయెన్ ॥సంతో॥
4. మంటి పురుగునకు - మింట రాజ్యమివ్వ మింటనుండి మంటి కేతెంచి - మరణ మొందె నేసు ॥సంతో॥
5. దేవా నీ తలంపులు - నాకు ప్రియమైనవి శోధింపనెంతో అశక్యములు - అగమ్యములు ॥సంతో॥
6. నిజకుమారుడేసున్ - మన కనుగ్రహించెను రాజ్యముతోబాటు సమస్తము నివ్వ - వెనుదీయునా? ॥సంతో॥
7. మహిమ రాజ్యమునకు-మిమ్మును పిలుచుచున్న మహిమరాజుకు తగినట్టుగా మీరు-నడుచుకొనుడి ॥సంతోష॥
8. రాజాధిరాజు యేసే - ప్రభుల ప్రభుయేసే పరమందు దూతలు-యిహమందు నరులు హల్లెలూయ పాడుడి॥సంతో॥

Anna Global Ministries